నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | మే 02, 2024 | www.navatelangana.com

వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి :ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జీకే మాస్టర్ షోటోకాన్ సీనియర్ కరాటే మాస్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు గురువారం నుంచి జిల్లా కేంద్రంలోని వీరన్న పేటలో గల జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న వేసవి కరాటే శిక్షణ శిబిరం బ్రోచర్లను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన కరాటే మాస్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ 30 రోజుల పాటు వేసవి కరాటే శిక్షణ శిబిరం ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు శిబిరం ఉంటుందని ఆసక్తి గలవారు కరాటే శిక్షణ తీసుకోవాలని కోరారు.మిగతా వివరాల కోసం 9550411808 నంబర్ ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పాతూరు రమేష్, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపు

- టీఎస్ ఎస్ కేఏ రాష్ట్ర అధ్యక్షులు ఎతినె చెన్నయ్య



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని తెలంగాణ స్టేట్ స్కూల్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ మాస్టర్ ఎతినె చెన్నయ్య అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షోటోకాన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయం ఆవరణలో బుధవారం వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని మాస్టర్ చెన్నయ్య ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీ వరకు శిబిరంలో కరాటే, జూడో,యోగా, నాంచాక్ తోపాటు జపాన్ ఆయుధ శిక్షణ ఉచితంగా నేర్పించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ప్రేమ్‌కుమార్,వాణి,రాంగోపాలా చారి, శేఖర్, కరాటే ఇన్ స్ట్రక్టర్స్ అలియాబేగం, నేనావత్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం



నవతెలంగాణ- మిడ్జిల్

రాహుల్ గాంధీ భారతదేశానికి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కష్టపడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని కాంగ్రెస్ నాయకులు రవికుమార్ అన్నారు. మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు బొర్రా రవి కుమార్ ముదిరాజ్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి పార్టీలో చేరారని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రాజకీయాల కతీతగా ఎంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారని తల్లి సోనియా గాంధీ విద్యార్థులు చనిపోవద్దని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిరని తెలిపారు.యువకులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతిస్తుందని యువకులందరూ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు 400 ఇస్తాం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి

నవ తెలంగాణ మిడ్జిల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు లక్ష రూపాయలు ఉపాధి కూలీలకు రోజుకు 400 రూపాయలు చెల్లిస్తామని, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని వాడియాల కాంచనపల్లి దోనూరు మున్ననూర్ తదితర గ్రామాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయినవని పార్లమెంటు ఎన్నికలు తర్వాత అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, నరసింహ, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, సాయిలు, మల్లికార్జున రెడ్డి, జంగయ్య, విజయ్ కుమార్, చెన్నయ్య, బీర్ల మల్లయ్య, బీరయ్య, ఐలయ్య, చెన్నయ్య, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాం



నవతెలంగాణ- బాలానగర్

బంజారా ఆదివాసి కాంగ్రెస్ దీవెన యాత్ర పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి గారిని గెలుపే లక్ష్యంగా బంజారా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ వి. లింగం నాయక్ అన్నారు. బుధవారం బాలానగర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో భాగంగా బాలనగర్ మండలంలోని గడపగడపకు తిరుగుతూ లంబాడి సోదరులను కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు చేసిన అభివృద్ధి పనులను రిజర్వేషన్ కల్పించడంలో అభివృద్ధి పనులను ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం గానీ లావణ్య పట్టాలు ఇవ్వడం గాని 1975 బీసీలుగా ఉన్న లంబాడీలకు అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. దాని తర్వాతనే లంబాడీల జీవితాల్లో మెరుగైన అభివృద్ధి ఉద్యోగాల్లో గాని విద్యారంగం లో గాని అన్ని రంగాలలో అభివృద్ధి చెస్తామన్నారు. గత ప్రభుత్వం కెసిఆర్ రెండు పర్యాయాలు లంబాడీలను మోసం చేసి ఓట్లు దండుకోవడం జరిగింది గ్రామపంచాయతీలో నామమాత్రంగా ప్రకటించి లంబాడీలకు మోసం చేయడం జరిగింది కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ 10 సంవత్సరాలలో లంబాడీలకు చేసేది శూన్యం ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను రైల్వే ఎల్ఐసి బ్యాటింగ్ సెక్టర్లను ప్రైవేటుపరం చేయడం జరిగిందన్నారు. ఒకవేళ మళ్లీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వము ఏర్పాటు జరిగితే ఉన్న రిజర్వేషన్లను తొలగిస్తానని కేంద్ర హెూం శాఖ మంత్రి బహిర్గతంగా ప్రకటన చేస్తున్నారన్నారు. గిరిజన సౌదరులను వివరిస్తూ గడపగడప తాండ తాండ తిరుగుతూ చల్లా వంశీచంద్ రెడ్డిగారిని గెలిపించాలని కేంద్రంలో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడం లక్ష్యంగా ప్రచారం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్ . మండల ఎస్టీ సెల్ చైర్మన్ బద్రునాయక్, జిల్లా గిరిజన ఆదివాసి కో కన్వీనర్ దశరథ్ నాయక్ ,మహబూబ్ నగర్ పట్టణ ఎస్టి సెల్ చైర్మన్ పి రవి నాయక్ ,కోఆర్డినేటర్ లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ వెంకట్ రామ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు ఎదగాలంటే గిరిజనులకే అభ్యర్థికే ఓటెయ్యండి

- ఇండిపెండెంట్ అభ్యర్థి విజయ శ్రీనివాస నాయక్

నవతెలంగాణ -బాలానగర్

మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ఇండిపెండెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా విజయ శ్రీనివాస్ నాయకుని గెలిపించాలన్నారు. ఆమె స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో గిరిజనులు ఎంతోమంది ఉన్నారని గిరిజన మహిళను కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఓటర్లను కోరారు. కొడంగల్, కోస్గి, నారాయణపేట, మహబూబ్‌నగర్,షాద్‌నగర్ నియోజకవర్గం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. గిరిజనల ఆధార అభగిరిజనల తో గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె గిరిజనులు తాండాలను రెవెన్యూ తాండాలుగా తీర్చిది ఆమె అన్నారు. ఆమె వెంట శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.



కార్మిక కర్షక ద్రోహి బీజేపీ

- మోడిని ఓడించడం చారిత్రాత్మక అవసరం
- ప్రపంచ పండగ మేడే సందర్భంగా సీఐటీయూ నాయకులు
- ఉమ్మడి జిల్లాలో ఎర్రజెండా రెపరెలు

కార్మికుల హక్కులను కాలరాస్తూ.. రైతుల సొంత భూమిలోనే పాలేర్లుగా మారుస్తున్న మోడీని గద్దె దించడం చారిత్రాత్మక అవసరం. దేశంలో మతతత్వ రాజకీయాలను చేస్తూ.. మణిపూర్ లాంటి రాష్ట్రాలలో హింసను ప్రేరేపిస్తున్న కార్మిక కర్షక ద్రోహి బీజేపీని ఓడించాల్సిన సమయం ఆసన్నమయ్యిందని మెడికల్ రిప్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజీవ్‌బట్,సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్‌లు పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాల్టీ ఆవరణలో మేడే ఉత్సవాలను పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రాణ త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మరో యుద్ధానికి సిద్ధం కావాలని వారు కార్మికులను సూచించారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



టీఆర్ఎస్ ,బీజేపీ విధానాలు మనం తెలుసుకోవాలి

రాజీవ్‌బట్, మెడికల్ రిప్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మొదటి నుంచి బీఆర్ఎస్ అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఇరు పార్టీల రాజకీయ విధానాలను కార్మికులు పసిగట్టాలి. మనం దొర అని రాజకీయ నాయకులను గౌరవిస్తున్నాం కాని వారి దొరతనం వల్ల ఎంత మంది ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకోలేక పోతున్నాం. కార్పోరేట్ల ప్రయోజనాల కోసమే మోడి తాపత్రయ పడుతున్నారు తప్ప ఏనాడు పేద ప్రజల కోసం ఆయన పనిచేయలేదు. కార్మికుల హక్కులను కాలరాస్తూ 46 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికులు, కార్మిక సంఘాల మనుగడకే ప్రమాదకారంగా మారుస్తున్నారు. ఇప్పటికే మోడీ పాలిత రాష్ట్రాలలో పనిగంటలు పెరిగాయి.



కష్టాలలో ఉన్న కార్మికులను వెన్నుతట్టిన మేడే

కిల్లె గోపాల్, సీపీఐ(ఎం) నాయకులు



కంపెనీలో ఆర్థాకలితో పనిభారంతో కష్టాలలో ఉన్న కార్మికులను వెన్నుతట్టి లేపిన రోజు మేడే. ఉదయం తెల్లారక ముందే నిద్ర లేచి కంపెనీకి పోయి రాత్రి ఊరంతా నిద్రలో ఉన్న సమయంలో ఇంటికి వస్తారు. పగలు ఇంటి దగ్గర ఉండక పోవడం వల్ల వీరి పిల్లలు తల్లిదండ్రులను గర్తించే పరిస్థితులు ఉండేవి కావు. ఇంతటి దుర్బర జీవితాన్ని గుడుపుతున్న సమయంలో మేడే స్పూర్తితో 12 గంటల నుండి 8 గంటల పనిదినాలను సాధించుకున్నారు. భారత్ వెలిగిపోతుందని చెబుతున్న మోడి మన దేశంలో కనీస వేతనాల కోసం పోరాడాల్సిన దుస్థితి వచ్చింది. ఎక్కడ వెలిగి పోతుందో మోడి సమాధనం చెప్పాలి. కార్మికుల చట్టాలను కుదించి తీరని అన్యాయం చేస్తున్నారు. 1250 మంది కార్పోరేట్ల కోసం 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చారు. రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు కల్పిండం లేదు. కార్పోరేట్లకు ఊడిగం చేసే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరముందన్నారు.

ప్రపంచ పండగ మేడే

ఎస్. కురుమూర్తి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

మన దేశం నేడు ప్రత్యేక పరస్థితులు ఎదురుకుంటోంది. మత వాదం దేశ ప్రజలపై రుద్దుతున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉంది. . పని గంటలు పెంచి ఉత్పత్తి చేయాలని చెబుతున్న మోడి ఉత్పత్తిలో వేల కోట్లు ఆదాయం వచ్చినా... వేతనాలు మాత్రం పెంచడం లేదు. పని గంటలు పెంచిన కేంద్రం విధానాలకు తలొగ్గిన కేసీఆర్ ఇక్కడ 12 గంటల పనిదినాలను పెట్టాలని నిర్ణయిస్తే. కార్మికుల తిరుగుబాటు వల్ల తెలంగాణలో ఈ చట్టం అమలు కాకుండా నిలుపుదల చేశారు. దేశంలో బీజేపి అధికారంలోకి వచ్చిన మోడీ నిత్యవసర ధరలను 300 శాతం ధరలు పెంచి కనీస వేతనాలను మాత్రం పెంచడం లేదు. ప్రధాని మోడి రోజుకు 12 లక్షల విలువ కల్గిన డ్రస్‌లు 10 మార్చుతూ...పేదల బతుకులు మార్చడానికి ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని న్యాయస్థాణాలు చెప్పిన మాటలు పెడ చెవిన పెడుతున్నాయి. ఏళ్లతరబడి పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్, గ్రాట్యువిటీ వంటివి అమలు చేయడం లేదు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వీరాంజనేయులు, రాష్ట్ర నాయకులు ప్రభాకర్, ప్రశాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఘనంగా మే డే దినోత్సవం

- మేడే కార్మిక సభలో హక్కులకై పోరాడుదాం
- సీఐటీయూ ,ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ - మహబూబ్ నగర్

మే డే స్పూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడుదామని కార్మిక సంఘాల నాయకులు గెలుపు నిచ్చారు. బుధవారం మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఉదయమే పట్టణంలో 20 సెంటర్లలో జెండా ఆవిష్కరణలు చేసుకొని మున్సిపల్ టౌన్ హాల్ నూతన బిల్డింగులో మే డే సభ. ప్రదర్శన నిర్వహించారు. మున్సిపల్ టౌన్ హాల్ నుండి గడియారం చౌరస్తా చుట్టూ ర్యాలీ చేసి అనంతరం. సభను ఉద్దేశించి సిఐటియు సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, సిఐటియు మెడికల్ రిప్రజెంటేటివ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్భట్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, టిఎస్ఆర్టిసి ఎస్డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు,లి మాట్లాడుతూ హక్కుల కోసం కార్మిక వర్గం ఐక్య పోరాటం చేస్తేనే హక్కులు నిలబడతాయని.వారు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ ,మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు, హమాలీస్ నాయకులు, గోనెల నాగరాజు, గోవర్ధన్ ,గోనెల ఆంజనేయులు, సీడబ్ల్యుసీ యూనియన్ నాయకులు కేశన్న, ట్రైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్ ,ఎస్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ ,సిఐటియు టౌన్ కన్వీనర్ రాజకుమార్ ఉన్నారు.

మహబూబ్ నగర్ : మే డే దినోత్సవాన్ని బుధవారం పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ రాములు జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ 1886 సంవత్సరంలో అమెరికా దేశంలో చికాగో నగరంలో రోజుకు 8 గంటల పని దినమును కార్మికుల పోరాడి సాధించుకున్న దినమే మేడే అని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పార్టీ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు యన్. కురుమూర్తి, జిల్లా నాయకులు రాజ్ కుమార్, సురేష్, భాస్కర్, దస్తప్ప, ఆశన్న పాల్గొన్నారు.

జడ్చర్ల : పట్టణంలో సీఐటీయూ కార్యాలయం మరియు మున్సిపల్ కార్యాలయం, నాగసాల, ప్రదేశాల్లో సీఐటీయూ నాయకులు మేడేను నిర్వహించారు. అదే విధంగా సీఐటీయూ ఆఫీస్ .మున్సిపల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య మాట్లాడుతూ మేడే పోరాట స్పూర్తితో పెట్టుబడిదారుల పాలకవర్గాల దోపిడీ, దాడులు అణిచివేతలను దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న వర్గ ఐక్యతను పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వం కాల రాయడానికి పూనుకున్నదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ ,సీఐటీయూ జిల్లా నాయకులు భాగీ కృష్ణయ్య, యూటీఎఫ్ జిల్లా నాయకులు ఆర్ నర్సింలు ,సి డబ్ల్యు సి హమాలీలు దశరథం రాములు, ఆంజనేయులు ,కృష్ణయ్య గ్రామపంచాయతీ కార్మికులు మల్లయ్య ఆశన్న తిరుపతమ్మ ,అంగన్వాడీ కార్మికులు, పద్మమ్మ యశోద మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఆకుల వెంకటేష్, కృష్ణ, మహేష్ ,చెన్నకేశవులు, అంజమ్మ ,విద్యాసాగర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : 138 వ మే డే సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్. (సిఐటియు) ఆధ్వర్యంలో బాదేపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు జెండా సీనియర్ కార్మికురాలు యాదమ్మ ఎగరవేశారు. నేతాజీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి. సిగ్నల్ గడ్డ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాల సమర్పించిచారు. అనంతరం కావేరమ్మ పేట పిహెచ్ నుంచి మున్సిపాలిటీ దగ్గరికి వెళ్లి మున్సిపాలిటీ కావేరమ్మ పేట ఆఫీస్ దగ్గర జెండా ఆవిష్కరణ కార్మికురాలుఅంజమ్మ ఎగంవేశారు, ఈ కార్యక్రమంలోరాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. ఏ రాములు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ జడ్చర్ల పట్టణ మున్సిపల్ యూనియన్ నాయకులు కృష్ణ, కేశవులు,విజయ్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు నర్సింలు టీచర్, సీఐటీయూ నాయకులు తెలుగు సత్తయ్య జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జగన్,పట్టణ సీఐటీయూ నాయకులు కృష్ణ, కార్మికులు. విద్యాసాగర్ యాదయ్య, కరీం పాండు, మొగులమ్మ,యాదమ్మ,లక్ష్మి, వెంకటయ్య, విద్యాసాగర్, బాల్ వెంకట్, శ్రీను,ప్రకాష్ శంకర్, అరుణ,అనూష పాల్గొన్నారు.

గండీడ్ : మండల పరిధిలోని వెన్నచెడ్,సల్కార్ పేట్,బల్సూర్ గొండ,గండీడ్ మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం,సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ నిర్వహిఁచారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు గుముడాల చెన్నయ్య,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి,ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు వెంకటేశం,సిఐటియు నాయకులు వేపూరి భీమయ్య, వివిధ గ్రామా నాయకులు ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు హమాలీ యూనియన్ నాయకులు రాములు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్నపోతుల లక్ష్మయ్య ,మండల నాయకులు ఎండి సలీం కిరణ్, జంబులయ్య,నాగన్నఅంజనేయులు,సుధాకర్, బాల కృష్ణయ్య, వెంకటయ్య, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : మే డే స్పూర్తితో కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ,సీఐటీయూ మండల కార్యదర్శి సురరారం రాజులు పిలుపు ఇచ్చారు. మండలంలోని ముఖలోనిపల్లి మణికొండ, రామచంద్రాపూర్ ,మాంచన్‌పల్లి, కోట ,కదిర ఓబులాయపల్లి ,కోడూరు గ్రామాలల్లో కార్మిక కర్షక జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భగవంతు, ఉపాధ్యక్షులు గాజుల పాండు, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా నాయకులు నర్సింలు మొగులయ్య,ఉపాధి కూలీలు సిద్దయ్య, దాసు, చెన్నయ్య ,మంజుల ,కృష్ణవేణి, అంజమ్మ ,పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : సీఐటీయూ భూత్పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ మేడేను పురస్కరించుకొని భూత్పూర్ మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి ఎర్ర జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వి.కురుమూర్తి మాట్లాడుతూ 1886లో అమెరికా చికాగో నగరంలోని హే మార్కెట్ లో 8 గంటల పని దినం కొరకు కార్మికులు ప్రదర్శన చేస్తుంటే నాటి పాలక వర్గం ఆదేశాలతో పోలీసులు వారిపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారన్నారు.. వివిధ కార్మిక సంఘాల నాయకులు భూత్పూర్, అమిస్తాపూర్, వెల్కిచర్ల, కరివేన, మద్దిగట్ల, కొత్త మొల్గర, పోతులమడుగు, అన్నా సాగర్, తాటికొండ, తాటిపర్తి, చౌలతాండ గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు నిర్వహిఁచారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ.మైబు,జి నారాయణ, జైభీమ్ హమాలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు యాదయ్య, బాలయ్య కోశాధికారి వెంకటయ్య, సీనియర్ నాయకులు పెద్ద నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహానంది, మహమూద్, భూత్పూర్ మండల హమాలీ సంఘంఅధ్యక్షులు బి.శ్రీశైలం పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: ప్రపంచ కార్మికదినం మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను రక్షించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు గుముడాల నర్సిములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని,జూలపల్లి గ్రామంలో మేడే సందర్భంగా కార్మికులు జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి రాజు, నాగయ్య,కేశవులు,శివ,శంకరయ్యఅంజిలయ్య, అంజిలయ్య, లక్ష్మమ్మ,కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : కుల మతాలకు అతీతమైన శ్రామికుల పండుగ మేడే అని జిల్లా కోర్టు పీపీ బెక్కం జనార్ధన్ అన్నారు.మహబూబ్ నగర్ లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో బుధవారం సాయంత్రం తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి, మేడే సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చికాగోలో వేలాది మంది కార్మికులు రోడ్డుపైకి వచ్చి, ఆరుగురు బలిదానం, త్యాగ నిరతి, పోరాటాల కారణంగా తమ ప్రధాన హక్కుల్ని సాధించుకున్న సుదినం మేడే అని ఆయన వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శివశంకర్ ,తె.సాహితి ప్రధాన కార్యదర్శి కోప్పోలు యాదయ్య ,వాగ్దేవి కళాశాల నిర్వాహకులు విజేత వెంకటరెడ్డి, తె.సాహితి రాష్ట్ర అధ్యక్షుడు వాల్లభాపురం జనార్ధన్, జిల్లా అధ్యక్షుడు ఖజామైనద్దిన్, ప్రచార కార్యదర్శి ఆర్. ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో..



గండీడ్‌లో..



మహబూబ్‌నగర్‌లో..



హన్వాడలో..



జడ్చర్లలో..



జడ్చర్లలో..



మహమ్మదాబాద్‌లో..



మహబూబ్‌నగర్‌లో..



భూత్పూర్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | మే 02, 2024 | www.navatelangana.com

గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లుండాలి : కలెక్టర్



వనపర్తి : జూన్ 9వ తేదీన నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కోసం పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలో టీఎస్ పీఎస్సీ గ్రూప్ 1 నిర్వహణ కోసం ఏర్పాటు చేయనున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. మర్రికుంటలోని గిరిజన సంక్షేమ పాఠశాల, చాణక్య హై స్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. గ్రూప్1 పరీక్ష నిర్వహించడం కోసం ఆయా పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలపై అక్కడి అధికారులతో ఆరా తీశారు. సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అన్ని కనీస సౌకర్యాలపై ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు గురించి చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ గోవర్ధన్, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, చీఫ్ సూపరింటెండెంట్ నరేందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కాంగ్రెస్ లో చేరిన మార్కెట్ హమాలీ సంఘం సభ్యులు

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి మార్కెట్ యార్డు హమాలీ సంఘం నుంచి 80 మంది నాయకులు, సభ్యులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సంఘం అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి చిన్న రాముడు, కోశాధికారి జి రాములతో పాటు 80 మందికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హమాలీ సంఘం సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సంఘం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ కాకనాటి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హమాలీల నీడ సమస్యపై ఎమ్మెల్యే హామీ

నవతెలంగాణ- వనపర్తి

గత కొంతకాలంగా నీడ సమస్యతో బాధపడుతున్న హమాలీల సమస్యపై స్థానిక ఎమ్మెల్యేమేఘారెడ్డి స్పందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజీగా ఉన్నా ఎమ్మెల్యే బుధవారం గంజి, బజారు హమాలీలు, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి హామీని ఇవ్వబోనని,ఎన్నికల కోడ్ తరువాత సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో మళ్లీ కలిసి చర్చించుకుందామనివారికి భరోసా ఇచ్చారు. ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలని హమాలీలు ఎమ్మెల్యేకు విన్నవించారు. తమ దగ్గరికి వచ్చే సమస్యను విన్నందుకు బజారు హమాలీలు, గంజి కార్మికులు, ఐక్యవేదిక నాయకులుఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. హమాలీ సంఘం నాయకులు, అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సీపీఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, టీడీపీ రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్,బొడ్డుపల్లి సతీష్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బ్రహ్మచారి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ప్రజా పాలనను కొనసాగిస్తాం



పెబ్బేరు : రాష్ట్రంలో ప్రజా పాలనను కొనసాగిస్తామని వనపర్తి ఎమ్మెల్యే టుడే మెగా రెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామ టిఆర్ఎస్ పార్టీకి చెందిన 70 మంది నాయకులు కార్యకర్తలు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, స్థానిక నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వనపర్తి లోని ఎమ్మెల్యే మేఘారెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వీరికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మండలం నాయకులు సురేందర్ గౌడ్,భాను ప్రకాష్ రెడ్డి,తిరుపతయ్య మైమూద్ ,రాములు యాదవ్, శ్రీరంగాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

రేడియంట్ విద్యార్థులకు జి చిన్నారెడ్డి అభినందన

నవ తెలంగాణ- వనపర్తి



2024 పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన రేడియంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులను, పాఠశాల యాజ మాన్యాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి బుధ వారం అభినందించారు. రేడియం పాఠశాలకు చెందిన సంజన శ్రీ 10/10 జిపిఏ సాధించి వనపర్తి జిల్లా టౌన్ టాపర్ గా నిలిచిన విషయం తెలిసిందే. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో డాక్టర్ జి చిన్నారెడ్డి విద్యార్థిని సంజన శ్రీ ని శాలువాపూలమాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయ బృందం సేవలను ఆయన కొనియాడారు.

భూమికకు ఘన సన్మానం



వీపనగండ్ల : మండల పరిధిలోని గోపాల్దిన్నె గ్రామానికి చెందిన హుస్సేన్ కూతురు భూమిక మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో చదువుతూ, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 9.5 మండల టాపర్ గా ప్రథమ స్థానం సాధించింది. భూమిక ను సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, నాయకులు శేఖర్రెడ్డి నిరంజన్, వెంకటయ్య, భాస్కర్, నరసింహ,కురుమయ్య,చిన్న దర్గా, మద్దిలేటి పాల్గొన్నారు

ధర్మం అనగా పేదలకు సహాయపడటం :ఎమ్మెల్యే

ఆత్మకూరు : రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డి గారి ప్రచార నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో హర్ ఘూవ్ ఏక్ గంటే కార్యక్రమం లో భాగంగా బుధవారం ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనసాగించారు. బుధవారం ఉదయం రేచింతల గ్రామంలో దేవాలయంలో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇప్పుడు జరిగే ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలు వీటిలో కొందరు బిజెపి నాయకులు ధర్మం పేరిట ఓట్లు అడగడానికి వస్తున్నారని ,ధర్మము అనగా పేదవారు ఎవరైతే ఉన్నారో వారికి సహాయం చేయడమే ధర్మం పేర్కొన్నారు.అదేవిధంగా ఇతరుల కల్లబొల్లి మాటలు నమ్మి ఇతరులకు ఓటు వేయవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి రాష్ట్ర కల్లుగీత చైర్మన్ కే నాగరాజు గౌడ్ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి,ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరికలు..

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం జరిగిన ప్రచార కార్యక్రమాలలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కతే పల్లి గ్రామంలో ఏ విష్ణువర్ధన్ రెడ్డి పి మధు సూదన్ రెడ్డి వారి అనుచరులు అదేవిధంగా ఆరేపల్లిలు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అదేవిధంగా దేవరపల్లిలో వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాక్య శ్రీహరి వారికి కాంగ్రెస్ పార్టీ సాధారణంగా పార్టీలోనికి స్వాగతించారు కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, మండల అధ్యక్షులు రమేష్, పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నియోజకవర్గ నాయకులు తులసిరాజు, మండల కార్యదర్శి కాజా, సోషల్ మీడియా కన్వీనర్ చిరంజీవి, రఘు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అజ్జకోలులో కోడి పందేలు

- ఎనిమిది మందిపై కేసు నమోదు
- బైకులు,పొన్లు,కోళ్లు,రూపాయలు స్వాధీనం..

మదనాపురం : మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ శివారులో మంగళవారం కోడి పందేలు ఆడుతూ కొంత మంది వ్యక్తులు పోలీసులకు పట్టు బడ్డారు. బుధవారం ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...గ్రామంలోని కొందరు వ్యక్తులు మంగళవారం సాయంత్రం సమయంలో కోడి పందేలు ఆడుతూ తమకు చిక్కినట్లు వివరించారు.ఎనిమిది మంది వ్యక్తులపై మంగళవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. కోడి పందేల రాయుళ్ల నుండి ఆరు బైకులు, ఎనిమిది సెల్ ఫోన్లు,రెండు కోళు ,5750 రూపాయలను స్వాధీన పరచుకున్నట్లు సూచించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలి : మంత్రి జూపల్లి



వీపనగండ్ల : నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవిని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, సాంస్కృతిక ,పర్యాటక, మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి రుణం తీర్చుకోవడానికి పార్లమెంటు ఎన్నికల్లో డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం ప్రతి గ్రామంలో కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు ఎన్నికల కోడ్ ఉన్నందువలన అమలు చెయలేకపోయామని,ఎన్నికల అనంతరం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇందిరా కంటి వెంకటేష్, మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, మాజీ పానగల్ సింగల్ విండో అధ్యక్షులు బాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బసవ రాజ్ గౌడ్, ఎస్, రవీందర్ రెడ్డి, ఎస్, వెంకటస్వామి కావలి మహేష్, బొలమోని, వెంకటస్వామి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, రమేష్ గౌడ్, అఖిల్, నరసింహ, మౌలాలి , పలుస, రామన్ గౌడ్, ముంత రాజు, బాలపిరు, గోపిపాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



వనపర్తి:కార్మికులు,కర్షకులు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారానికి కృషి చేసి, కార్మికులకు న్యాయం చేస్తానని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. మేడే సందర్భంగా వనపర్తిలోని రాజీవ్ చౌక్ లో భవన నిర్మాణం, ఆటో, హమాలీ,ఆటో డ్రైవర్స్,స్ట్రీట్ వెండర్స్, రైతు కూలీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు ఐక్యతతో ఉండాలని, తనను ఎంపీగా గెలిపిస్తే కార్మికుల సమస్యలను పార్లమెంట్లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓట్ల కోసం ఆరు గ్యారంటీల అమలు పేరుతో నిండా ముంచిన కాంగ్రెస్ ను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులకు అధికారం రాగానే జనాలను మోసం చేసే పనిలో ఉన్నారన్నారని విమర్శించారు. ఆటో డ్రైవర్లకు రూ.12,000 ఆర్థిక సాయం ఇస్తానన్న హామీ అమలు కావడం లేదన్నారు.కాంగ్రెస్ హాయంలో కార్మికులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదన్నారు. కాంగ్రెస్, బిజెపిలకు కార్మిక, కర్షక లోకం సమస్యలు పట్టవని విమర్శించారు. కార్మికుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించారు. వారి ఆరోగ్యాన్ని కాపాడేలా కృషి చేసి, నిరంతరం పర్యవేక్షించే ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు.

మోదీ గ్యారంటీలతో పేదలకు ఒరిగేది ఏమీ లేదు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



మోదీ గ్యారెంటీలు వేల కోట్ల ప్రజా ధనాన్ని అదానీ,అంబానీలకు కట్ట బెట్టడానికి ఉపయోగపడు తుంది తప్ప, కార్మికులు,కర్షకులకు ఒరిగేది ఏమీ లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మోదీ పాలనలో పేదల బతుకులు ఛిద్రం అయ్యాయన్నారు.కార్మిక కర్షక లోకానికి మోదీ చేసింది ఏమీ లేదన్న ఆయన, బిజెపిని గెలిపిస్తే కార్మిక లోకం తీరని అన్యాయానికి గురవుతు ందన్నారు. కేసీఆర్ హయంలో కార్మికుల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. వ్యవ సాయ రంగంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం ఉందన్నారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో కార్మికులకు న్యాయం చేసిన పార్టీ భారాసను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని,వరికి రూ.500 రూపాయల బోనస్ ఇస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. పెన్షన్లు రూ.4,000 లకు పెంచుతామని, కళ్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీలన్నీ అటకెక్కాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్,వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, నాయకులు వాకిటి శ్రీధర్,లక్ష్మయ్య, విజయ్ కుమార్,నందిమల్ల అశోక్, ఉంగ్ల మ్మ్.తిరుమల్,గంధం. బాలపీరు, గంధం.పరంజ్యోతి, మాణిక్యం, ధర్మా ,మహేశ్వర రెడ్డి కౌన్సిలర్ కంచె. రవి,నాగన్న యాదవ్,బండారు.కృష్ణ,గడ్డం మహేస్,సూర్యావంశం.గిరి, జో హే బ్ హస్సెన్,చిట్యాల.రాము పాల్గొన్నారు.

ఘనంగా మే డే సంబురాలు

నవతెలంగాణ- వనపర్తి

చికాగో అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయం వద్ద మేడే జెండాను జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ ఆవిష్కరించి మాట్లాడారు. 1886 మే 1న అమెరికా దేశంలోని చికాగో ప్రాంతంలో హై మార్కెట్లో లక్షలాది మంది పనిచేస్తున్న సందర్భంలో తమకు 12 గంటల పని దినం కాకుండా ఎనిమిది గంటల పని దినం కల్పించాలని లక్షలాది మంది కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విరోచితమైన పోరాటం నడిపారన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర ఆచారి, బాలస్వామి దేవేందర్, ఐద్వా అధ్యక్షురాలు ఉమా, ఆది, సాయిలీల, కవిత, ఎస్. లక్ష్మి, సుగుణమ్మ పురుషోత్తం, బిసన్న విరానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : బీజేపి ప్రభుత్వం పదేళ్ల కాలంలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ 138వ మే డే వేడుకలను వనపర్తి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. దళితవాడలో ప్రారంభమైన జెండా ఆవిష్కరణలు కర్రెమ్మ గుడి సెంటర్, పాత బజారు, ఇందిరా కాలనీ, ఎం. సి .హెచ్ కాన్పుల జిల్లా హాస్పిటల్, జిల్లా ఆస్పత్రి, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, తోపుడుబండ్ల కార్మిక సంఘం, వికేర్ హాస్పిటల్ సెంటర్, ఆర్టిసి ఎస్. డబ్ల్యూ. ఎఫ్ ,ఆర్టీసీ డిపో గేటు దగ్గర జెండా ఆవిష్కరణలు చేశారు. అనంతరం ఆర్టీసీ డిపో గేటు ముందు బహిరంగ సభను సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఏ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సునీత, సహాయ కార్యదర్శి గంధం మదన్, జిల్లా ఆస్పత్రి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లింగం శెట్టి, నరేందర్, జలాల్, సీపీఐ(ఎం) నాయకులు గంధం గట్టయ్య, భాస్కర్, రమేష్, మదన్, జెవి స్వామి ,సాయిలు, క్రాంతి కుమార్, గడ్డం కురుమయ్య, యాదగిరి, వెంకటమ్మ, బాలు, కుమార్ వివిధ కేంద్రాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, తోపుడుబండ్ల హమాలీలు, ఆర్టీసీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, స్వీపర్సు, గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1829ఆధ్వర్యంలో మే డే ను పురస్కరించుకొని వనపర్తి జిల్లా కమిటీ సమక్షంలో సర్కిల్, డివిజన్ కార్యాలయాల వద్ద ఎస్ ఎల్ ఐ బాలస్వామి మే డే జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టి ఎస్ యు ఈ ఈ యు - సి ఐ టి యు నాయకులు, సభ్యులు వి. బాలరాజ్, ఎండి .మస్తాన్ ఎస్సీ, ఎస్టి సంఘం జిల్లా అధ్యక్షులు దయానంద ,ఎల్ .ఆనంద్ గౌడ్, వీరశేఖర్, కుశాల్, విష్ణు పాల్గొన్నారు.





వనపర్తిలో..

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోపాల్ దిన్నె, తూముకుంట, బొల్లారం ,గోపాల్దిన్నె, సంగి నేను పల్లి పలు గ్రామాలలో సీపీఐ(ఎం) ,సిఐటియు,కెవిపిఎస్,యుటిఎఫ్, హమాలీ సంఘం, భవన కార్మిక సంఘం, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. గోప గోపాలదిన్నెలో పార్టీ జెండాను వెంకటయ్య, వీపనగండ్లలో, పార్టీ గ్రామ కన్వీనర్ సిహెచ్ వెంకటయ్య, గోవర్ధనగిరిలో పార్టీ జెండాను గ్రామ కన్వీనర్ ఎండి మాబు పాషా, బొల్లారంలో పార్టీ జెండాను గ్రామ కన్వీనర్ బాలగౌడ్ వీపనగండ్ల లో సిఐటియు జెండాను హమాలీ సంఘం గ్రామ అధ్యక్షులు రాములు, తుంకుంటలో హమాలి సంఘం నాయకులు సిఐటియు జెండాల ఎగరవేసి మే డే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఈ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, వీపనగండ్లలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి, కృష్ణయ్య కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి డి రాధాకృష్ణ తూముకుంటలో సిఐటియు మండల కన్వీనర్ బాల గౌడ్, బొల్లారంలో నాయకులు నాగిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం, కృష్ణయ్య సంగినేనిపల్లిలో మండల నాయకులు తాజా ,మాజీ మౌలాలి మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మురళి, మండల నాయకులు వి కృష్ణయ్య, రవి ప్రసాద్, ఆశన్న, ఈశ్వర్ నాయకులు రామన్ గౌడ్ ,వెంకన్న గౌడ్, తిరుపతయ్య, రామకృష్ణ, నవీన్, తిరుపతయ్య, వెంకటస్వామి ,నాగరాజు ,శివ, శేఖర్ రెడ్డి, నిరంజన్, భాస్కర్ ,నరసింహ, ఎం వెంకటస్వామి, పడిగన్న, ఖాజా హుస్సేన్, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు మండల కేంద్రంలో మే డే కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెండాను హమాలీ యూనియన్ ఆంజనేయులు ఎగురావేయడం జరిగింది. తుఫాన్ డ్రైవర్స్ యూనియన్ జెండాను ఉషన్న మున్సిపల్ యూనియన్ జెండాను అధ్యక్షులు రాములు ఎగర వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా, జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ జి బాలయ్య శాఖ కార్యదర్శి పెద్దకాజా మండల నాయకులు రాములు రాజు గంగాధర్ మున్సిపల్ యూనియన్ నాయకులు అయూబ్ రంజిత్ రాజు బాలయ్య గంగన్న పాల్గొన్నారు.

చిన్నంబావి : కొప్పునూరు గ్రామం హమాలి యూనియన్ ఆధ్వర్యంలో, చిన్నంబావి మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా తెలంగాణ రైతు కార్మిక సంఘం కార్యదర్శి మేకల ఆంజనేయులు ,మండల కేంద్రంలో, గూడెం గ్రామ సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద మారూరు ఉపాధి పని ప్రదేశంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కొప్పు నూరు గ్రామంలో సిఐటియు జెండా ఆవిష్కరణను గ్రామ హమాలి సంఘం అధ్యక్షుడు బాబు యాదవ్ ఆవిష్కరించారు.మండల అధ్యక్షులు దుర్గ స్వామి, మండల నాయకులు ఎం వెంకటేష్ ఎగరవేశారు.

గూడెం గ్రామంలో హమాలీ యూనియన్ అధ్యక్షులు శ్రీరాములు సిఐటియు జెండాను ఆవిష్కరించారు.

పాన్‌గల్:తండలో మేడి ఉత్సవాలు ఏర్పుగా మారింది సిఐటియు, సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజు మేడే ఉత్సవాన్ని గిరిజనులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ సిఐటియు జిల్లా నాయకులు మహేష కిషన్ నాయక్. ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ, గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబు నాయక్ ఆరు బాలు నాయక్ సోముల నాయక్ గ్రామ మాజీ సర్పంచ్ శాంతమ్మ గ్రామ కార్యదర్శి శాఖదర్శి బాబు నాయక్ తెల్లరాళ్లపల్లి సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి జమ్ములయ్య సిఐటియు నాయకులు నాగన్న నాయక్ కిషన్ నాయక్ గిరిజన సంఘం నాయకులు ఆర్ బాలు నాయక్ సింగిల్ ఇండ్లు డైరెక్టర్ బిలియా నాయక్ నాయకులు రవి నాయక్ శుక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : కార్మికుల శ్రమ దోపిడీకి విదేశీ కంపెనీలకు మోడీ ప్రభుత్వం ఆహ్వానం పలుకుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని కర్రమ్మ గుడి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మాతా శిశు సంక్షేమ హాస్పిటల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఇందిరా పార్క్ అంబేద్కర్ చౌక్, సిపిఐ పార్టీ కార్యాలయం దగ్గర జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ టౌన్ కార్యదర్శి రమేష్, సిపిఐ నాయకులు కె.కురుమయ్య, కొండన్న, చిన్న కురుమయ్య, రాంబాబు, మద్దిలేటి, వెంకటేష్, విష్ణు, చంద్రశేఖర్, మోహన్, ఏఐటీయూసీ నాయకులు శ్రీను, నరసింహ, శ్రీకాంత్ హాస్పిటల్ వర్కర్స్ ఏఐవైఎఫ్జిల్లా కార్యదర్శి కుతుబ్, ప్రజా నాట్యమండలి నాయకులు సంతోష్ పాల్గొన్నారు.

అమరచింత:అమరచింత పట్టణంలోని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్. రమేష్ సిఐటియు జండా కట్ట దగ్గర ఎర్రజెండాను ఎగంవేశారు. అనంతరం కొత్త బస్టాండ్ నుంచి అంగన్వాడి, ఆశ వర్కర్లు, బీడీ కార్మికులు, పురపాలక కార్మికులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. పాత బస్టాండ్ సమీపంలోని సిఐటియు జెండా కట్ట దగ్గర మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు ఎం ప్రభాకర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎస్ రమేష్ లు ఎర్రజెండాను ఎగరవేశారు.కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ జిఎస్ గోపి, బుచ్చన్న, ఎస్ అజయ్, శ్యాంసుందర్ నాగేంద్రమ్మ, శాంతమ్మ, వెంకటేష్, ఆసిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్:ఆత్మకూరు పట్టణంలోని వామ పక్షాల ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగించడం జరిగింది. పట్టణంలోని బస్టాండు ఎదురుగా గల సిఐటియు ఆధ్వర్యంలో ఏస్. రాజు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.పీకే కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు శ్రీహరి, భారతీయుడు, భరత్,మహేందర్,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం :మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి,అజ్జకోలు,తదితర గ్రామాలలో బుదవారం ఆయా రంగాల కార్మికులు మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పిలుపుమేరకు నాయకులు,కార్మిక సంఘ నాయకులు హాజరై జెండాలను ఎగుంవేశారు. సీపీఐఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు, వ్యకాస జిల్లా నాయకులు చీర్ల ప్రసాద్, ఆయా పార్టీల నాయకులు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంపీ ఎన్నికల పోలింగ్‌కు అదనపు బ్యాలెట్ యూనిట్లు సిద్ధం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

నవ తెలంగాణ- వనపర్తి



నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 19 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినందున అదనపు బ్యాలెట్ యూనిట్లు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీయం గోదాములో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జరుగుచున్న ఈవియం ల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ ఎల్ సీ) కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ స్టేషన్ లో రెండేసి బ్యాలెట్ యూనిట్లు పెట్టవలసి ఉంటుందన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లకు ఎఫ్.ఎల్ సి చేసి సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు.ఎఫ్.ఎల్.సి సందర్భంగా ఎన్నికల నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఎంసీసీ నోడల్ అధికారి ఆర్డీవో పద్మావతి, సి.సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాజపా ప్రతినిధి కుమార స్వామి, టీడీపీ ప్రతినిధి శంకర్, కాంగ్రెస్ ప్రతినిధి త్రినాథ్, సీపీఎం ప్రతినిధి పరమేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

3నుంచి 8 వరకు హెూం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



వనపర్తి : హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను మే, 3 నుండి 8వ తేదీ వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి తేజస్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఫైనల్ ఓటరు జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు అందజేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఒక ఓటరు గైడ్ సైతం అందజేయడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ ఓటర్లను జాబితాలో మార్కింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మే 3వ తేదీ నుండి జిల్లాలో హెూమ్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని రూట్ వారీగా హెూమ్ ఓటింగ్ నిర్వహించేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి మే, 3వ తేది నుండి 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

పెండింగ్ కేసులపై దృష్టి సాధించండి

- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

నవతెలంగాణ- వనపర్తి

పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని జిల్లా పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారులను జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి ఆదేశించారు. వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, రేవల్లి, వీపనగండ్ల పోలీస్ స్టేషన్లకు సంబంధించిన ఎస్ఐలతో పెండింగ్ కేసుల పై జిల్లా ఎస్పీ బుధవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రెండేళ్లకు సంబంధించిన కేసుల గురించి పరిశోధన పూర్తిచేసి చార్ సీటు దాఖలు చేయాలని, పకడ్బందీగా దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కోర్టు అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తూ కేసులో పురోగతిని పర్యవేక్షించాలన్నారు. చోరీ కేసులలో అన్ని కోణాలలో ప్రణాళిక ప్రకారం దర్యాప్తు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాలను నిత్యం పర్యవేక్షించాలని, పాత నేరస్తులపై, అనుమానితులపై నిఘా కొనసాగించాలన్నారు. రాత్రి వేళల్లో లాడ్జీలను చెక్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, రేవల్లి ఎస్సై తిరుపతి రెడ్డి, దీపనగండ్ల ఎస్సై నందికర్ పాల్గొన్నారు.



అమరచింతలో..





సోమశిల ప్రజలతో మంత్రి సమావేశం

కొల్లాపూర్ రూరల్ : మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాలలో పర్యటిస్తున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. నేడు కొల్లాపూర్ మండలం సోమశిలలో మంత్రి ఆయా గ్రామాల ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎంపీగా మల్లు రవిని గెలిపించి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ వ్యవధిలోనే గ్యారంటీలను అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో మద్దతుగా నిలబడి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పదేళ్ల రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకుని అప్పుల పాలు చేసి ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారని అలాంటి వారికి ఓటుతోనే సమాధానం చెప్పాలని కోరారు. ఎన్నికల తర్వాత అధికారులను వెంట పెట్టుకొని మళ్ళీ గ్రామాలకు వచ్చి, గ్రామాలలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానన్నారు.

అక్రమ మద్యం నిల్వలపై దృష్టి సారించాలి



కందనూలు : ఎన్నికల ప్రచారం వేళ గ్రామాలు, పట్టణాల్లో అక్రమ మద్యం నిల్వలపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్‌తో కలిసి ఎక్సైజ్ అధికారులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బార్లు, మద్యం దుకాణాలను తనిఖీలు చేయాలని, రోజు వారి మద్యం అమ్మకాలకు సంబంధించిన రికార్డులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు సమయపాలన పాటించాలని 10గంటల తర్వాత అమ్మకాలపై అధికారులు నిఘా ఉంచాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా పెట్టాలన్నారు. మద్యం అమ్మకాలు, షాపులకు వెళ్లే సరకు రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. నిరంతరం అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మలురవిని గెలిపిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు



కందనూలు : కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులతో సమావేశమై పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి తరపున కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న మల్లు రవిని గెలిపించడానికి సీపీఐ(ఎం) శ్రేణులన్నీ సిద్ధమవుతున్నాయని కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి బీజేపీ ప్రమాదం నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్‌లెట్‌ను సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) నాయకులుతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో లౌకిక రాజ్యం కోసం రాజ్యాంగం రక్షణ కోసం జరుగుతున్న ఎన్నికలను ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కే.గీత, సీనియర్ నాయకులు అబ్దుల్లా ఖాన్, జిల్లా నాయకులు పొదిల రామయ్య, కాశన్న, భాస్కర్, మధు, యాదయ్య కాంగ్రెస్ నాయకులు హబీబ్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రి సంఘం ఏకగ్రీవ ఎన్నిక

వంగూరు : మేడే సందర్భంగా తాపీ మేస్త్రి సంఘం ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు బండపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీను, మాడుగుల స్వామి, కార్యదర్శి చింతపల్లి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి గుడ్లనర్వ కాశన్న, కోశాధి కారి చింతకుంట్ల కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కార్మికులుగా కర్షకులుగా మేము కష్టప దుతున్న మాకు ఎలాంటి గుర్తింపు ఐడి కార్డ్స్ ప్రమాద వశాత్తు భీమా ఏవి కూడా మాకు లబ్ధి పొందటంలో వెనుకబడి ఉన్నామని ఇక నుండి అయినా మమ్మల్ని గుర్తించి అన్ని వసతులు కల్పించాలన్నారు. చేతినిండా పని ఉండాలంటే ఇసుక కూడా దొరకకుండా మేస్త్రి పనులు ఆగిపోతున్నాయని, ఇది ప్రభుత్వం గుర్తించి ఇండ్లు నిర్మించుకునే వారికి సరిపడు ఇసుక ను సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో సత్తి, రాజు, రవి, యాదగిరి, నరసింహ, మల్లేషు, రామస్వామి, శ్రీశైలం, జంగయ్య, లక్ష్మయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తెలకపల్లి : తెలంగాణ ఉద్యమ మలిదశలో నాగర్‌కర్నూల్ జిల్లాలో పోరాటం చేసిన వ్యక్తిగా మంచి గుర్తింపు పొందిన మండల కేంద్రానికి చెందిన సూర్య వెంకటేశ్వర్ గౌడ్(58) మంగళవారం రాత్రి వడదెబ్బకు గురై హఠాత్ మరణం చెందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన కూతురు పెళ్లి కార్డుపై తెలంగాణ ఉద్యమానికి చెందిన గుర్తులు, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నేత ఫోటోలు పెట్టడంతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాడు. అలాంటి ఉద్యమ నేత హఠాత్ మరణానికి గురికావడంతో తెలకపల్లి ప్రాంత ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంకటేష్ గౌడ్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వెంకటేశ్వర్లు గౌడ్ భవన నిర్మాణ కార్మికుడు కావడంతో భవన నిర్మాణ కార్మికులు బుధవారం అతని కుటుంబానికి రూ.18వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతునికి స్థానిక నేతలు, పుర ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు.

తడకల నిరంజన్‌కు మంత్రి నివాళి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పరిధిలోని చౌటబెట్ల గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ తడకల నిరంజన్ పక్షవాతంతో బాధపడుతూ మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం చౌటబెట్లలో వారి నివాసానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన గడ్డం కిరణ్‌నాయుడు అనారోగ్యంతో బాధప డుతున్న విషయాన్ని తెలుసుకున్న మంత్రి కిరణ్ నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. కార్యక్రమంలో మంత్రితో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం అగ్రికల్చర్ డిగ్రీ కాలేజీలో 'సైబర్ జాగృత్కా దివాస్' సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్ తెలిపారు. ప్రతినెల మొదటి బుధవారం జరుపుకునే 'సైబర్ జాగృత్కా దివాస్' లో భాగంగా పాలెం అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్‌లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించామనీ, ఈ సదస్సులో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్ వివరించారు. ముఖ్యంగా జిల్లాలో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, సోషల్ మీడియాలో జరుగుతున్న నేరాలు, తగు జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అవగాహన సదస్సులో బిజినపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగ శేఖర్ రెడ్డి, వారి సిబ్బంది అలాగే డి ఫోర్ సి నాగర్‌కర్నూల్ రవికుమార్‌తో పాటు 60మంది విద్యార్థులు పాల్గొన్నారు.

షీ టీంతో మహిళలకు రక్షణ : ఏఎస్పీ సిహెచ్.రామేశ్వర్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీం, ఆంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్‌లు బాగా పనిచేస్తున్నాయని జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్ తెలిపారు. జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని సూచించారు. ఎవరైనా అన్యాయానికి గురైనప్పుడు భయపడద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. షీ టీంకు 2024 ఏప్రిల్‌లో 13 ఫిర్యాదులు రాగా, 3 కేసులు, 4 పెట్టి కేసులు, 6 కౌన్సిలింగ్‌లు వచ్చాయన్నారు. చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైనా ఫేస్‌బుక్, వాట్సాప్ ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు క్యూఆర్ కోడ్ ద్వారా లేదా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712657676కు ఫోన్ చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మతోన్మాద బీజేపీనీ ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు

నవతెలంగాణ-కందనూలు

మతోన్మాద బీజేపీనీ, అవకాశవాద బీఆర్ఎస్‌ను ఓడించండని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో, జిల్లా కేంద్రంలో వివిధ సెంటర్లలో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం కార్యాలయం వద్ద, కుమ్మెర ఆటో స్టాండ్ అడ్డా దగ్గర ఏఐటీయూసీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల, దోపిడీ దారులు, అణిచివేతలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ, కార్మిక వర్గ ఐక్యతను కాపాడుతుకుంటూ ప్రపంచ కార్మిక వర్గం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.గీత, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, భవన నిర్మాణ సంఘం జిల్లా నాయకుల లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు గట్టు శీను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వెంకట రాములు, వెంకటేష్, టౌన్ హమాలి సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి, యాదయ్య కృష్ణయ్య, బాలస్వామి, ధర్మయ్య, రామస్వామి, శ్రీనివాసులు, వెంకటస్వామి, మోహన్, వెంకట్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, బాలరాజు, నరేందర్ రెడ్డి, డి.శ్రీను, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, వివోఎలా సంఘం జిల్లా అధ్యక్షులు బిజ్జా శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాలపీరు, బండి లక్ష్మీపతి, కేశమల్లే శివకృష్ణ, సురేష్, ఏఐటీయూసీ అనుబంధ ఆటో యూనియన్ కార్మికులు ఎండి. రజాక్, ఎండి.సర్దార్, ఎండి.మాసూమ్, భీమయ్య, లక్ష్మయ్య, ఎండి.బాబా, రవి, సి.వెంకటయ్య, ఎల్.బాలస్వామి, సంతు, నిరంజన్, దాసరి కురుమయ్య, ఆస్పత్రి కార్మికులు అజ్మీరా, గౌరమ్మ నాగమణి, మణెమ్మ సీపీఐ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపీచారి, టౌన్ సహకార దర్శి కుత్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బల్మూర్ : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జెండాను గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, సీఐటీయూ కార్మిక సంఘం జెండాను శంకర్ నాయక్ మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు లాల్ మహ్మద్, ఆంజనేయులు, బాబర్, భారిమం, మాసయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండయ్య, నిరంజన్, ఈశ్వర్, ముస్తఫా పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జెండాను జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.చంద్రకళ ఎగురా వేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్, జీపీ యూనియన్ జిల్లా అధ్యక్షులు తుమ్మ మహేష్, సెకండ్ ఏఎన్ఎం రాష్ట్ర నాయకులు సుగుణ, అంగన్వాడీ రంగం అక్కులీ, మధ్యాహ్న భోజన కార్మికురాలు గీత, రాణి, సివిల్ సప్లై హమాలీ సంఘం కార్మికులు శివ, సీఐటీయూ నాయకులు హుస్సేన్, అమన్, కార్మికులు పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంతో పాటు సర్వారెడ్డిపల్లి, పోల్కంపల్లి, రంగాపూర్, జాజాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో సీఐటీయూ మండల కార్యదర్శి బి.శివరాములు జెండాను ఎగరవేసి మేడే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.బాలస్వామి, మిషన్ భగీరథ జిల్లా అధ్యక్షులు గండికోట అంజయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు దొడ్డి సైదులు, దొడ్డి శ్రీను, వెంకటయ్య, అంజయ్య, గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ నాయకులు బాలనారాయణ, లక్ష్మమ్మ, వెంకటయ్య అంకమ్మ, కమలాకర్, లాలయ్య, రమేషు, స్త్రైలాబ్, శంకర్, శ్రీను, జంగయ్య, సైదులు, వెంకటయ్య పాల్గొన్నారు.


కందనూలులో..

ఉప్పునుంతల : మండల కేంద్రం, రాయిచేడులో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి చింతల నాగరాజు, శాఖ కార్యదర్శి గౌడుగు వెంకటయ్య సీఐటీయూ జెండా పతకాన్ని ఆవిష్కరించి మేడేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశానాయక్, హమాలీ కార్మికులు జహంగీర్, రింబాబు, జంగయ్య, బాలకృష్ణ, బలరాం, ఆంజనేయులు, అర్జున్, శివ రామస్వామి, మల్లేష్ రామచంద్రయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు హబీబ్, రాజలింగం, ఆటో యూనియన్, ఉపాధి కార్మికులు, సీఐటీయూ మండల నాయకులు ఏ.రాములు, సీనియర్ నాయకులు చంద్రయ్య, నాయకులు లింగమయ్య, ఆంజనేయులు, నాగయ్య, చెన్నయ్య రమేష్, యాదయ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో సీఐటీయూ, ఆయా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను పి.రవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ, డీవైఎఫ్ఐ నాయకులు వీ.రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు వి.రాజేష్, కాకం లక్ష్మయ్య, డేగ శివయ్య, మండల కమిటీ సభ్యుడు వి.లక్ష్మయ్య, చంద్ర మౌళి, సాయిబాబు, నరసింహ, వార్డు మెంబర్ డి.శివయ్య, జె.నరసింహ, ఎస్.నరసింహ, కే.లక్ష్మయ్య, గ్రామపంచాయతీ కార్మికులు, తాపీ కార్మికులు, ఆటో డ్రైవర్లు, బుక్కీపర్లు, స్వీపర్లు, ఎలక్ట్రీషన్ వర్కర్లు, పెయింటర్లు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను కొల్లాపూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కొల్లాపూర్ పట్టణంలో పురవీధుల గుండా కార్మికులతో ర్యాలీ నిర్వహించి పట్టణంలోని వివిధ రకాల కార్మికుల జెండాలను ఎగరవేశారు. కొల్లాపూర్ డిపో ముందు మేడే పతాకం ఆవిష్కరించారు. సీపీఐ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆయా యూనియన్ల జెండాలు ఆవిష్కరించి మేడేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ, ఆవాస్ సంఘం జిల్లా నాయకులు సలీం, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు నీరజ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్, హమాలి సంఘం నాయకులు కాదరాయ, బురాన్, వెంకటస్వామి, సురేందర్, మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటరమణ, రాము, ప్రసాద్, శ్రీను, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ డిపో కార్యదర్శి మధుసూదన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు గోవర్దన్, డిపో నాయకులు అంబయ్య, సిహెచ్.వెంకటేశ్వర్లు, హైయర్ బస్ డ్రైవర్స్ యూనియన్ డిపో నాయకులు మల్లేష్, పులేందర్, సురేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కొల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఎండి. ఫయాజ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తప్పేట కిరణ్ కుమార్, సీపీఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, జిల్లా సమితి సభ్యులు గుర్రపు కురుమయ్య, పట్టణ కార్యదర్శి ఎండి.యూసుఫ్, మండల నాయకులు జంగం శివుడు, మండల నాయకులు తిరుపతయ్య, శంకర్, కురుమయ్య, ఏఐటీయూసీ తుఫాన్ యూనియన్ నాయకులు ఎండి.కాజా భాషా, సురేష్, పాండు, ఖాదర్, హమాలి యూనియన్ నాయకులు సత్యనారాయణ, నాగన్న, సత్యం, గంగన్న, హరి, లారీ యూనియన్ నాయకులు రాముడు, నాగరాజు, ఎలక్ట్రీషియన్ యూనియన్ నాయకులు ధర్వేష్, మతిన్, సాయి కృష్ణ, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



బల్మూరులో..

కల్వకుర్తి : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను కల్వకుర్తి పట్టణంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం, ఆర్టీసీ డిపో, సివిల్ సప్లై గోదాం, భవన నిర్మాణ కార్మిక సంఘం తదితరచోట్ల మేడే ఉత్సవాల సందర్భంగా జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు నరేష్, రమేష్, ఆంజనేయులు, పరశురాములు, చంద్రయ్య, కంఠం రాములు, నరసింహ, భగవాన్ గౌడ్, శంకరమ్మ, పద్మకాజా, ఈదమ్మ, బంగారమ్మ, అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు, రైతు కార్మిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు సుమలత జెండాను ఎగరవేశారు. మద్యం గోదాం ముందర మేడే సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి మేడేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.అశోక్, నాయకులు మహిపాల్, బాలరాజు, సూర్యం, చంద్రయ్య, కాజా, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, మద్యం గోదాం హమాలి కార్మిక నాయకులు జీవన్, రాజు, మధు, నాగయ్య, గురువయ్య ఆంజనేయులు, శివ వున్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చేన్నపరావుపల్లి, గంట్రావుపల్లి, కల్వకోల్, పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం), సీఐటీయూ, సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దశరథం, సీఐటీయూ మండల కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి, గ్రామపంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి చంద్రయ్య, గ్రామపంచాయతీ కార్మికులు సిద్దయ్య, రవి, మదిలేటి, రాజేందర్, రవీందర్, రాముడు, మల్లయ్య, ఎల్లమ్మ గౌరమ్మ, చెన్నమ్మ, బాలమ్మ, బాలీశ్వరమ్మ సీపీఐ మండల అధ్యక్షులు బుల్లెద్దుల శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యేసయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి లక్ష్మీ నారాయణ, గ్రామ కార్యదర్శి కురుమయ్య, ఏఐటీయూసీ నాయకులు వెంకటస్వామి, కృష్ణయ్య పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలం పాలెంలో మేడే దినోత్సవం పురస్కరించుకొని పోస్ట్‌ఆఫీస్ ముందు సీఐటీయూ జెండాను యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఎగరవేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ కార్యదర్శి మండడి అమరేందర్, మాజీ ఉపసర్పంచ్లు చిక్కంద్ర రాములు, బోనాసి రామకృష్ణ, శేఖర్, రామదాసు, కిరణ్, రాజు, సత్యం, చందు, దశరథం, అర్జున్, మల్లికార్జున్, కృష్ణయ్య, మహబూబ్, ఆశా వర్కర్ జయమ్మ, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకుల బొల్లం మల్లేష్, గౌండ్ల మైబూస్, శ్రీరామ్, రామచంద్రయ్య, స్వామిరెడ్డి, వెంకటయ్య, బుచ్చయ్య మశన్న, శ్రీశైలం, కొండయ్య రామచంద్రయ్య, రామేశ్వరమ్మ అంజనమ్మ, బంగారమ్మ అలివేలమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో..

పెంట్లవెల్లి : అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మేడేను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో పురవీధుల గుండా కార్మికులతో ర్యాలీని నిర్వహించి పట్టణంలో సీఐటీయూ జెండాలను డి.ఈశ్వర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, సీఐటీయూ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివలీల, గౌరమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా యూనియన్ కోశాధికారి చిట్టెమ్మ సీఐటీయూ నాయకులు తిమ్మస్వామి, మహిళా సంఘం మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, ఐకేపీ, వివోఎల సంఘం మండల కార్యదర్శి వెంకటస్వామి, వివిధ రంగ కార్మికులు పాల్గొన్నారు.


ఊరుకొండలో..


తిమ్మాజిపేటలో..


పెద్దకొత్తపల్లిలో..


కొల్లాపూర్‌లో..


కల్వకుర్తిలో..


బిజినపల్లిలో..


కోడేరులో..


తెలకపల్లిలో..


వంగూరులో..


పెంట్లవెల్లిలో..

చదువు ద్వారానే సమాజ అభివృద్ధి : డిప్యూటీ కలెక్టర్



నవతెలంగాణ-తెలకపల్లి

చదువు ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి విద్యలో మరింత ముందుకు సాగాలని నాగర్‌కర్నూలు జిల్లా డిప్యూటీ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు సీఎల్ఆర్ విద్యాసంస్థలోని ఆర్‌జీ.రెడ్డి సహకార జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించిన సంతోషి, వరలక్ష్మి విద్యార్థులకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జూన్ మొదటి వారంలో నిర్వహించే గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను బుధ వారం నాగర్‌కర్నూల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు పరిశీలించారు. తెలకపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాల, మహాత్మ జ్యోతిబా పూలే తాడూరు పాఠశాల మొత్తం 4 నాలుగు సెంటర్లను పరిశీలించి పరీక్ష ఏర్పా ట్లలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో విద్యాసం స్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు జి.రాజేందర్ రెడ్డి, సుఖ జీవన్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపల్ ఏం.ప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు భాస్కర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ని గెలిపించుకుందాం

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ బలపరిచిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ని భారీ మెజారిటీతో గెలిపిద్దామని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని అనంతసాగర్, గడ్డంపల్లి గ్రామాలలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో మీరంతా మోసపోయారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదని రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను నట్టేటా ఉంచారని, రూ.4వేల పింఛన్ అని తల్లులను నిండా మోసం చేశారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు అని చెప్పి నా తమ్ముళ్లను ఆగం చేసిండు, కళ్యాణ లక్ష్మీ కేసీఆర్ కిట్ ఇలా పథకాలు అన్ని పోగొట్టుకున్నాం. పెన్షన్‌ల కోసం పెద్దమనుషులు చెప్పులు అరిగేదాకా తిరుగుతున్నారు. గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను రుణమాఫీ పై రైతులు నిలదీయాలన్నారు. గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను కర్రకాల్చి వాత పెట్టాలన్నారు. మళ్ళీ కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దేవుళ్ళ మీద ఓట్లు వేసి మల్లోకసారి మోసం చెయ్యాలని చూస్తున్నారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మనం సున్నం పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ప్రభుత్వమిచ్చిన హామీల ప్రోత్సాహకాలివ్వాలి

- జిల్లా కార్యదర్శి డి.చంద్రకళ

తెలకపల్లి : 65ఏండ్లు నిండిన అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు ప్రోత్సాహకాలు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం చెల్లించాలని జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.చంద్రకళ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్‌కు రూ.2లక్షలు ఆయాలకు రూ.1లక్ష వారి చివరి వేతనంలో నెలవారీగా సగం వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జహీరా బేగం, ప్రభావతమ్మ, లక్ష్మీకాంతమ్మ, మాసమ్మ, రామచంద్రమ్మ అక్బర్, సుకన్య, జ్యోతి, లక్ష్మి, ఇందిరా, సువర్ణ, లక్ష్మమ్మ, అక్కమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

సంఘటిత శక్తిగా మారితేనే కార్మిక హక్కుల పరిష్కారం : మంత్రి



కొల్లాపూర్ : కార్మికుల హక్కులు సాధించాలంటే ఆయా రంగాల కార్మిక, కర్షకులు సంఘటిత శక్తిగా నిలిచినప్పుడే వారి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూపల్లి క్యాంప్ కార్యాలయంలో వివిధ రంగాల కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం కార్మికులతో కలిసి యువ నాయకులు జూపల్లి అరుణ్ కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు, హమాలీ యూనియన్, మార్కెట్, సివిల్ సప్లయ్, తుఫాన్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, అంగన్వాడీల టీచర్లు, లారీ డ్రైవర్లు, టైలర్, గ్రానైట్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, కర్పెంటర్, సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెట్టు పైనుండి జారిపడి వ్యక్తి మృతి..

నవతెలంగాణ - ఊరుకొండ

చెట్టుపై నుండి ఓ వ్యక్తి జారి కిందపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని మాదారంలో చోటు చేసుకుంది. ఊరుకొండ ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మాదారం గ్రామానికి చెందిన మాదే కృష్ణయ్య(40) గ్రామంలోని వ్యవసాయ పొలంలో మామిడి చెట్టు ఎక్కి మామిడికాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. కింద పడ్డ కృష్ణయ్యను ఆస్పత్రి నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు చికిత్స పొందు బుధవారం మొదటి చదివినట్లు ఎస్సై వీరబాబు తెలిపారు. వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ- కల్వకుర్తి



ఈనెల 5న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొడిదల రాము తెలిపారు. ఎర్రవల్లి చివరస్తాలో జరిగే ఎన్నికల బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొంటారని ఆయన తెలిపారు. కల్వకుర్తిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీపై ప్రజలలో విపరీతమైన వ్యతిరేకత నెలకొందని అదిగమనించిన బీజేపీ నాయ కులు దక్షిణాది రాష్ట్రాలపై ఫోకస్ పెట్టారన్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో బీజేపీ ఓడిపోతుందని సంకేతాలు వెలబడుతున్నాయన్నారు.

రాహుల్ గాంధీ సభకు జిల్లా నల్గొండ నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమా వేశంలో యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్ ఉన్నారు.

పకడ్బందీగా వాహనాల తనిఖీ



నారాయణపేటటౌన్ : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్‌పూర్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద నారాయణపేట పోలీసులు, ఎస్ ఎస్ టీ టీమ్ కన్యాకుమారి ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇర్కల్ పట్టణం వ్యాపారి శంకరప్ప వద్ద నుంచి 390 చీరలు, రూ.64,200 ల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటికి సదరు వ్యాపారి దగ్గర సరైన ఆధారాలు లేకపోవడంతో పంచనామాతో వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. వాటిని గ్రీవియస్ కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందని, ఇట్టి చీరల విలువ దాదాపు రూ.1,68,500లు ఉంటుందని పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు నగదు మద్యం, బంగారం, తదితర విలువైన వస్తువులు రవాణా చేయరాదని, ఒకవేళ చేస్తే వాటికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్లో ధనుంజయ్ టింగల్ ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ ఫండ్ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో నారాయణ పేటను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి మెమోరండం ఆఫ్ అండర్స్టా ండింగ్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని కౌమారదశ బాలలను గుర్తించి బడిబయటి బాలలను పాఠశాలలో చేర్పించడం, గ్రామస్థాయిలో బాలిక గ్రూపులు ఏర్ప రిచి వారికి శిక్షణ ఇవ్వడం, వారికి బాల్యవివాహాలు, బాల కార్మికులుగా మారకుండా ఉండేవిధంగా తయారు చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. బాలల హక్కులు, బాలలకు సంబంధించిన అన్ని చట్టాలపై అవగాహన కల్పించి బాల్య వివాహాల రహిత, బాల కార్మిక రహిత జిల్లాగా నారాయణపేట జిల్లా ఉండాలని చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, బచ్పన్ బచావో ఆందోళన్ స్టేట్ కోఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి , కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్ 8712671111 గల ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగిందని అన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత గంజా యికి బానిసలుగా మారి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛి న్నం కావడంతో పాటు తల్లిద ండ్రులు మానసిక క్షోభకు గురవుతు న్నార న్నారు. ముందుగానే మత్తుప దార్థాలు నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడాలని కోరారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూ లనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదా ర్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు.గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయా లని సూచించారు. అవగాహన వాల్ పోస్టర్‌లను పోలీసులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో అతికించి వాటిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్, ఎస్బీ సీఐ రామ్‌లాల్, డీసీఆర్బీ ఎస్ఐ సునీత పాల్గొన్నారు.

30,30 (ఎ) పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ

నారాయణపేటటౌన్ : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఈ నెల రోజుల(మే 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత కఠిన చర్యలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

వైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు

- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత



మక్తల్ : పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని ఏఆర్ఎం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సన్మానసభకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఆర్యవైశ్యులను మోసం చేసిందన్నారు. ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు అండగా నిలబడాలన్నారు. మొత్తం 17 కార్పొరేషన్లకు గాను 16 కార్పొరేషన్లు పాతవి అని, ఇప్పుడు కొత్తగా 17 కార్పొరేషన్ గా ఆర్యవైశ్య కార్పొరేషన్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తన రాజకీయ జీవితం ప్రారంభం నుంచి ఆర్యవైశ్యులు తోడుగా నిలిచారన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఆర్యవైశ్యులు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కల్వసుజాతను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన ఆర్యవైశ్య సోదరులు కల్వ సుజాతను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట సురేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు బి భాస్కర్, పొర్ల వెంకటేష్, వట్టం రతన్ కుమార్ గుప్తా, అనిల్, హరికృష్ణ,సుజిత్, వెంకటేష్, నాగరాజ్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు కొత్త మీరబాయ్, మహిళ సంఘం అధ్యక్షులు మనసాని సరళ,సుజాత, శిరీష, ప్రసన్న,త్రివేణి, పద్మ,సృజన,సుష్మ ఉషారాణి,ఆత్మకూర్, నర్వ కల్వాల్, జక్లర్,మాగనూర్, మరికల్, వడ్వాట్, గుడెబల్లూరు,కృష్ణసంఘాల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

బూతుల వారీగా ఎన్నికల ప్రచారం



మరికల్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నాయకులు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందా మని నారాయణపేట జిల్లా నాయ కుడు సూర్య మోహన్ రెడ్డి అన్నారు. మన జిల్లా, మండలం, గ్రామాలు,అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలన్నారు. మరికల్ మండలం, పట్టణంలో ఇంటింటి ప్రచారం బూతుల వారీగా ప్రచారం నిర్వహించారు. మరికల్ మండల పరిధిలోని పలు గ్రామా లలోఎలిగేండ్ల , ఇబ్రహీంపట్నం, పసుపుల ,తీలేరు, వెంకటాపూర్, పెద్ద చింతకుంట, రాకొండ, మధ్వార్ ,పల్లె గడ్డ, అప్పంపల్లి, ఎగ్లాస్పూర్ చిత్తనూర్, జిన్నారం, పలు తండాలలో ప్రచారం నిర్వహించారు. అలాగే మక్తల్ నియోజవర్గంలో కర్నే గ్రామంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నాయకత్వంలో ఎంపీ. అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ఓటు వేసి వేయించి గెలిపించాలి డోర్ టు డోర్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా సీనియర్ నాయకురాలు వినీతమ్మ, మండల అధ్యక్షులు, వీరన్న పట్టణ అధ్యక్షులు హరీష్, బీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, జే మల్లయ్య, కే మహేష్, కట్టప్ప, సొంత గూటికి చేరిన సీమ గోపాల్, ఎలిగేండ్ల చెన్ రాయుడు, అనిల్ కుమార్, రజాక్, ఇబ్రహీంపట్నం జనార్ధన్, శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి ,మత్స్యకార సంగం మాజీ చైర్మన్ కోళ్ల వెంకటేష్, ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీపీ. చంద్రకాంత్ గౌడ్ , యువజన కాంగ్రెస్ నాయకుడు కడమూరు రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

నారాయణపేటటౌన్ : రోజుకు 8 గంటల పని హక్కును కార్మికులు పోరాడి సాధించుకున్న దినమే మేడే అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర మే డే సందర్భంగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు. గతంలో 16 గంటల నుంచి 18 గంటల పాటు కార్మికుల చేత యజమానులు పని చేయించుకునే వారని, కార్మికుల శ్రమను దోచుకునే వారని, దోపిడీ బానిసత్వంలోకి నెట్టబడిన కార్మిక వర్గం దారిద్రపు జీవితం నుంచీ బయటపడేందుకు కార్మిక వర్గం ఒక్కటై దోపిడీ వర్గంపై పోరాటం చేశారని అన్నారు. కారల్ మార్క్స్ అందించిన "పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అనే సమర నినాదంతో కార్మిక వర్గం ఒకటై పోరాడిన దినమే మేడే అని అన్నారు. మనదేశంలో స్వాతంత్ర్యంకు పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం సవరించి నాలుగు కార్మిక కోడ్‌లు అమలోకి తెస్తున్నారని, ఇవే కనుక అమలయితే కార్మికులు మరోసారి బానిసత్వంలోకి నెట్టేయబడతారని ఆందోళన వ్యక్తం చేశారు. మరో వైపు మతోన్మాద విధానంతో దేశంలో విద్వేషం నింపుతోందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎనిమిది గంటల పని దినంకు తూట్లు పొడిచి 12గంటలు అమలు చేస్తున్నారని అన్నారు. కార్మికుల కనీస హక్కులైనా కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పీఎఫ్ వంటి కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలను అదుపులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి సాయిలు, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, మెప్మా ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య, మున్సిపల్ యూనియన్ , ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వనిత, ప్రదీప్ జయంత్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్, భవన నిర్మాణ కార్మికులు మాసనమ్మ, కృష్ణ, మున్నీ బేగం తదితరులు 70 మంది పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో హక్కులకై పోరాడుదాం..

1886లో అమెరికా దేశంలో చికాగో నగరంలో రోజుకు 8 గంటల పని దినంను కార్మికులు పోరాడి సాధించుకున్న దినమే మేడే అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని కంసాన్ పల్లి, ఆశన్పల్లి, ముస్తాపేట, లక్ష్మీపూర్,తదితర గ్రామాలలో మే డే సందర్భంగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ కార్పొరేట్ విధానాలు మానుకోవాలన్నారు. మరో వైపు మతోన్మాద విధానంతో దేశంలో విద్వేషం నింపుతోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, సిఐటియు మండల కార్యదర్శి జోషి, శివకుమార్, లాలప్ప, అరుణ్ , హన్మంతు, సదానందం, రాధ, వసంతబాయి,శ్రీనివాస్, మల్లేష్, నర్షిములు, చౌడప్ప ,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి..

కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు ఉన్నాయని, అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని (మే డే) ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు బాధ్యతలను తెలిపేందుకు సదస్సును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. న్యాయవ్యవస్థలో ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు లీగల్ డిఫెన్స్ సిస్టం ఉందని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు ఉచిత న్యాయ సేవలు అందుతాయన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతు ందన్నారు.ఈ నెంబర్ రెండు నెలల నుంచి అందుబాటులోకి వచ్చిం దని చెప్పారు. సదస్సులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ మాట్లా డుతూ.. సుప్రీం కోర్టు సూచనల మేరకు చట్టాలు - హక్కుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే ందుకు ఇలాంటి సదస్సులను ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు.ఆయా చట్టాలు హక్కుల పట్ల కార్మికులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆయా చట్టాలు, హక్కులు గుర్తింపు లేని కార్మిక సంఘాలకు కూడా వర్తిస్తాయని తెలిపారు. ముందుగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ సునీత అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, సీనియర్ న్యాయవాది రఘువీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పోరాటాల్ని ఉదృతం చేయాలి..

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రాంరెడ్డి

ఊట్కూర్ : మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాలన్నీ ఉధృతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి పిలుపునిచ్చారు.మే డే సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదిసంవత్సరాల కాలంలో కార్మికులకు నష్టం చేసే, కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధానాలను అనుసరిస్తూ గత బ్రిటిష్ పాలనలో సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ లేబర్ కోడ్ ల ద్వారా కార్మికులకు మరింత పనిభారం పెరగడం, సంఘాలను ఏర్పాటు చేసుకునేందుకు ఆటంకాలు ఏర్పరచడం, ఉద్యోగ భద్రత తొలగించడం,హక్కుగా కనీస వేతనం పొందే అవకాశాన్ని నీరుగార్చిందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓటు ద్వారా కూడా మన వ్యతిరేకతను తెలియజేపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అంతేగాక పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఊట్కూర్ మండలంలో..

మండలంలో కార్మికులు, కార్మిక సంఘం నాయకులు మే డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరించారు. అలాగే కొత్తపల్లిలో మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల తో కలిసి మేట్ ఆర్ నరసింహ కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయూ మండల కన్వీనర్ బీ నారాయణ, జెవీపీఎస్ నాయకులు నారాయణ, రైతు సంఘం మండల నాయకులు జోగు శంకర్, గ్రామ పంచాయతీ కార్మికులు, ఆటో కార్మికులు, ఆశా వర్కర్స్ యూనియన్ ఊట్కూర్ పీహెచ్ సీ అధ్యక్షులు బాలమణి,కార్మిక సంఘం నాయకులు, కార్మికులు , జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు

మోడీ ఫాసిస్టు పాలనను తిప్పికొట్టాలి

మక్తల్ : మక్తల్ పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో నెహ్రూగంజ్ నుంచి ఆజాద్ నగర్ చౌరస్తా మీదుగా మున్సిపల్ కార్యాలయం దగ్గరకు వచ్చి అక్కడ సుత్తి కొడవలి గుర్తు కలిగిన జెండాను ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు కిరణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టీ యూ జిల్లా నాయకులు కొలిమి రాములు అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్, ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ.భాస్కర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరయ్య మాట్లాడారు. కార్మిక వర్గం చైతన్యవంతంగా మే డే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలని పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని మోడీ ప్రభుత్వానికి ఫాసిస్టు పాలనకు చెరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, నాగప్ప, రాజు, మోహన్ రెడ్డి, స్త్రైలబ్, లక్ష్మణ్, అంజి, జి కృష్ణయ్య లింగన్న , గంగన్న , బీ. నరసింహ , తాయప్ప , వెంకటయ్య , వెంకటప్ప , నరసింహులు , బాబు తదితరులు పాల్గొన్నారు.

మే డేస్ఫూర్తితో పోరాటాలు చేయాలి..

- సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్

మేడే ఉత్సవాల సందర్భంగా మక్తల్ మండలకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ గోవిందరాజు మాట్లాడుతూ



నారాయణపేటటౌన్‌లో..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, యజమానులకు , కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలను అమలు చేయుటకు పూనుకున్నందున ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలని చేయడానికి కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక సంక్షేమ చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నదని , ఇట్లాంటి కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక పాలకులను ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్రెం కృష్ణ,మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు, మున్సిపల్ యూనియన్ మక్తల్ అధ్యక్షులు సయ్యద్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులు,గొల్లపల్లి కురుమయ్య ప్రధాన కార్యదర్శి,టి.మూర్తి, జి.వెంకటగిరి, అమర్, బస్సు రవి, షరీఫ్, ఆనంద్ కుమార్, ఆంజనేయులు,పి.రాజు, జి.హనుమంతు,కె. బాలస్వామి, ఎం. బాలరాజు,రాఘవేందర్, శంకరమ్మ, మహేశ్వరమ్మ,జగ్గం రవి, సత్యం గౌడ్, మారెప్ప, పీ. రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే ..

మరికల్ : సీఐటీయూ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఐటీయూ మధ్యాహ్న భోజన , కార్మిక సంఘం ,ఆశా వర్కర్ల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు తిరుపతమ్మ మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకులు కే కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాలరాస్తూ పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ఎక్కువ పని గంటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కార్మిక హక్కుల నాలుగు కోడ్లను వెనక్కి తీసుకోవాల కార్మికులకు న్యాయం కల్పించే విధంగా పని కనిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం మండల కోశాధికారి వెంకటేష్, ఆశా వర్కర్ మండల నాయకులు అనురాధ, ఆశాబీ, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం రాధా,పద్మ, జయమ్మ, రాజేశ్వరి, ఆంజనేయులు, మేస్త్రీ సంఘం అధ్యక్షులు గోపి, కుర్మయ్య, మేస్త్రిసంఘం నాయకులు భూ సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల ర్యాలీ ..

మరికల్ మండల కేంద్రంలో మేడే సందర్భంగా వివిధ సంఘాల నాయకులు ఏఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన మేడే ఉత్సవాలను పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మేస్త్రి సంఘం అధ్యక్షులు సురిటి గోపి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ టీయూసీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పీ. వెంకటేష్ హాజరై మాట్లాడారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాసే యువచనలో బీజేపీ ప్రభుత్వం ఉందన్నారు. అందుకు మన రాజ్యాంగాన్ని మనము కాపాడుకునే బాధ్యత ప్రతి కార్మికునికి ప్రతి ప్రజలకు ప్రతి యువకునికి మహిళలకు ఉందని ఆయన గుర్తు చేశారు. మేస్త్రి సంఘం అధ్యక్షులు సురిటి గోపి ఆధ్వర్యంలో మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కురుమన్న సభ్యులు నర్సింలు, ఆంజనేయులు , రాజు, వెంకటన్న, యాదయ్య, శేఖర్, తిరుపతయ్య, హమాలీ సంఘం, రిక్షా కార్మికులు, పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణా : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాల్ని ఉదృతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు అన్నారు.138వ మేడే ఉత్సవాల సందర్భంగా కృష్ణ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆటో యూనియన్ నాయకులు వాకిటి బాబు సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గం పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమాలను నిర్వహించారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వాకిటి బాబు నాగరాజ్ బాబు భవన నిర్మాణ కార్మికులు కే మారెప్ప, నాగరాజుగౌడ్, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు అంజమ్మ ఆశా యూనియన్ నాయకురాలు నందిని గుడెబల్లూర్ దేవప్ప మారెప్ప నాగప్ప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి..

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎజీ భుట్టో అన్నారు. మే డే సందర్భంగా మండలంలోని గుడేబల్లూరు గ్రామ టై రోడ్డు వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి వేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారన్నారు. కార్మిక వర్గానికి న్యాయమైన వేతనాలు అందక చాలీచాలని వేతనాలతో బతుకు బండి లాగిస్తున్నారన్నారు.నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం అధ్యక్షులు,ఆంజనేయ, కార్యదర్శి, చంద్రు, నాయకులు ఎల్లప్ప, హుసేనప్ప, మహదేవ్, మల్లేష్, ఆశప్ప, తోపాటు కార్మికులు వెంకటేష్ లక్ష్మప్ప ,ఆనంద్, మల్లేష్, వెంకటేష్, మహదేవ్, భీంశప్ప ,హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండావిష్కరణ..

మాగనూర్ : మండల కేంద్రంలోని సర్కిల్ దగ్గర సీఐటీయూ జెండాను ఆవిష్కరించి మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు, సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓటు ద్వారా కూడా మన వ్యతిరేకతను తెలియజేపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అదేగాక పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమాలకు కార్మిక వర్గమ్ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కారోబార్ అశోక్ హరిజన్, హనుమంతు, తిప్పమ్మ, ఖాసీం, ఆశా వర్కర్స్ , మధ్యాహ్న భోజన గంగమ్మ, అనంతమ్మ ,భవన నిర్మాణ కార్మికులు కే మారెప్ప, దాసరి రాజు, బోయ రవి, పెద్దింటి రాజు, సీఐటీయూ నాయకులు ఆంజనేయులు, గొల్ల నరేష్, కే నరసింహ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



క్రిష్ణాలో..



ఊట్కూర్‌లో..



మరికల్‌లో..



మక్తల్‌లో..



నారాయణపేటటౌన్‌లో..



ఊట్కూర్‌లో..



మాగనూర్‌లో..



క్రిష్ణాలో..

అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ వాయిదా

- కలెక్టర్ బీ. ఎం. సంతోష్

జోగులాంబ గద్వాల : ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ -11, ఆఫీసు సబార్డి నేట్ - 09, ల్యాబ్ అటెండెంట్ - 03, థియేటర్ అసిస్టెంట్ - 01 మొత్తం 24 పోస్టులకు సంభందించి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న అర్హుల తొలి జాబితా వివరాల ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్-694, ఆఫీసు సబార్డినేట్ - 1533, ల్యాబ్ అటెండెంట్ -204, థియేటర్ అసిస్టెంట్ -04 దరఖాస్తులు స్వీకరించినట్లు సంభందించిన వివరాలు ఇది వరకే విడుదల చేసినట్లు జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు కలెక్టర్ బీ. ఎం. సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీన నిర్వహించాల్సిన ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతున్నందున, తుది జాబితా విడుదల, లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదీని తదుపరి ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ పోస్టుల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



గట్టు : దిగంబర స్వామి జాతర సందర్భంగా గట్టు మండలంలోని బల్గేరా గ్రామంలో చేతురాల పోటీ నిర్వహించారు. చేతిరాళ్ల పోటీలో గెలుపొందిన విజేతలకు జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు బహుమతులను ప్రదానం చేశారు. 103 కేజీలు మొదటి బహుమతి గిరప్ప గాళ్ళ హనుమంతు రూ.10000లను అందజేశారు. రెండవ బహుమతి , మూడు బహుమతి 100 కేజీలు ఇద్దరు ప్రతాప్, ఆపయ్య నాయక్ రూ.8 వేలను అందజేశారు మూడవ బహుమతి అందజేశారు. 95 కేజీలు మిట్టదొడ్డి సాకాలి నాలుగవ బహుమతి ఉరుకుందుకు రూ.4000లు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలి బసప్ప, చిన్న గిరప్ప, బాసు గోపాల్, గుడిసె నగేష్, బసు నర్సిములు, బాసూ భీమేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్ల సేకరణ : కలెక్టర్



జోగులాంబ గద్వాల : పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సేకరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గల పాత ఈవీఎం గోడౌన్ నుంచి అవసరమైన బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తీసుకోవడం జరిగిందన్నారు. పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అదనంగా అవసరమైన (896) బ్యాలెట్ యూనిట్లు తీసుకొని మొదటి విడత చెకింగ్ ప్రక్రియ 06 మంది ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రామ్‌చందర్, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు , మంజుల, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకుడు నరేష్, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగంకు ..
కలెక్టర్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లు

పార్లమెంటు ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల 3,4, 5వ తేదీలలో మూడు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులందరూ 79 - గద్వాల అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో, 80 - అలంపూర్ (ఎస్. సి.) అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టర్ కార్యాలయంలోని జీ 45 జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



ధరూర్ : నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలం లోని మన్నాపురంలో మాజి సర్పంచ్ మహబూబ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డిపై ప్రజలకు అపనమ్మకం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ఆ పార్టీ నేతలను నిలదీయాలన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో ..
మౌలిక వసతుల పనులు పూర్తిచేయాలి

- మండల విద్యాధికారి శివప్రసాద్

ఉండవల్లి : అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారం కోసం వేసవి సెలవుల్లో పనులు పూర్తి చేయాలని మండల విద్యాధికారి శివప్రసాద్ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు, అధికారులను ఆదేశించారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తా లోని విశ్వశాంతి డిగ్రీ కాలేజీలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు.. ప్రతి అమ్మ ఆదర్శ పాఠశాలలోనూ సమస్యలు లేకుండా పూర్తిస్థాయిలో పనులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మానవపాడు, ఉండవల్లి మండలాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఇంజినీరింగ్ శాఖ ఏఈ లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంధోత్సవం



క్రిష్ణా : మండలంలోని తంగడిగి దర్గా ఉర్సు ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. దర్గాలో రెండు రోజుల పాటు నిర్వహించే ఉర్సు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే హజరత్ ఔలే సాబ్ , సాయిబన్న తాత 4వ ఉర్సుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. దర్గా పీఠాధిపతులైన సద్గురు సుభాష్ తాత, కమిటీ సభ్యుల నేతృత్వంలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. విద్యుద్దీపాలతో దర్గాను అలంకరించారు. బుధవారం గంధోత్సవంను ఘనంగా నిర్వహించారు, దర్గా నుంచి గంధం తీసుకొచ్చి భక్తి శ్రద్ధలతో ఔలేసాబ్, సాయిబన్న తాత పవిత్ర సమాధికి సంధల్(గంధ లేపనం) చేశారు. సంధల్ ప్రారంభమై దర్గాకు గుర్రంపై ఊరేగింపుకుంటూ దర్గాకు చేరుకున్నారు. అనంతరం రాత్రి సంగీత వాయిద్యాలతో కీర్తనలు, భక్తి గీతాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జరిగే ఉర్సులో భక్తులు దర్గాలో ప్రార్థనలు చేయడం, దర్శించుకోవడం ద్వారా తమ మొక్కులను తీర్చుకోవడంతో సమస్యలు తొలిగిపోతాయనేది ప్రజల నమ్మకం. ఇక్కడ మొక్కుకున్న భక్తులకు కలిగిన సంతానానికి తులభార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల సంత వులు, గురువు పీఠాధిపతిలు గోనివారం అబ్బాస్ అలీ తాత, చేగుంట క్షీరాలి ంగేశ్వర మహా స్వాములు, మోహల్ రోజా మల్లికార్జున ముత్య అజ్ఞాళ మల్లప్ప పూజారి గురువులు హాజరై భక్తులకు ఆశీర్వచనం ఇవ్వనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు అన్నదానంతో పాటు అన్ని వసతు లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజులు జరిగే ఉర్సును జయప్రదం చేయాలని గ్రామస్తులు కోరారు.

కార్మికుల విజయానికి ప్రతీక మేడే : సీఐటీయూ





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక వర్గ ఐక్యతకు పెట్టుబడిదారుల మెడలు వంచి సాధించిన విజయాలకు ప్రతిరుపమే మేడే అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ అన్నారు. 138వ మేడే దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్‌లో మున్సిపల్, హమాలీలు, ఎలక్ట్రికల్, మదనపల్లి గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలోని హే మార్కెట్లో 8 గంటల పనిదినం కోరుతూ లక్షలాదిమంది కార్మికులు ఐక్యంగా పోరాడి నాటి పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న ప్రతిపలమే మే డే అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను సవరించి శ్రమదోపిడీకి గురిచేస్తుందని అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడి సాధించుకున్న హక్కులను, సమ్మె హక్కును ప్రాతినిధ్యపు హక్కులను నాలుగు లేబర్ కోడ్‌లతో రద్దుచేసి కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోటేష్ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం సంఘటితంగా పోరాడుతున్న కార్మికవర్గాన్ని మతోన్మాద శక్తులు విభజన చేసి వారి ఐక్యతకు భంగం కలిగిస్తున్న తీరును కార్మికులు గమనిస్తున్నారన్నారు. లక్షలాదిమంది కార్మికులు తమ హక్కుల కోసం రక్త తర్పణ చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సంఘటితంగా ఉండి తమ ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో పాలకవర్గాలు చేసే దోపిడీ దారులు అణచివేతలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటితంగా ఐక్యంగా ఉండి పోరాడినప్పుడే తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ , హమాలీ యూనియన్ అధ్యక్షులు బాలు, రంగన్న , మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు గట్టన్న , రాజేష్ , ఎలక్ట్రీషన్ యూనియన్ నాయకులు గోపీ, వెంకటేష్, రాజు , భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సీతారాం, రామకృష్ణ , వెంకటేష్ , వీరన్న , దాన ఫ్యాక్టరీ కార్మికులు వెంకటేష్ , నర్సింహా, కార్మికులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి..

అలంపూరు : మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ.నరసింహ పిలుపునిచ్చారు. అలంపూర్ మండల కేంద్రంలో 138వ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ.నరసింహ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏమెలమ్మ మాట్లాడుతూ మూడవ సారి అధికారంలోకి రావాలని మతోన్మాద బీజేపీ రాముడిని అడ్డుపెట్టుకొని ఓట్లు అడుగుతోందని, గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ దేశాన్ని అభివృద్ధి చేయలేదని, ప్రజల మధ్య కుల, మతాల చిచ్చు పెట్టి ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తుందన్నారు. కార్మికులకు గత 10సంవత్సరాల్లో వేతనాలు పెంచకుండ పని గంటలు 8 నుంచి 12 గంటలకు పెంచి వారికి పని భారం పెంచిందని, ఆ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలన్నారు. అలంపూర్ మండలరలోని లింగనవాయి గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఆ సంఘం నాయకులు ఆంజనేయులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే. ఈదన్న, చందు, సీఐటీయూ నాయకులు రఫిక్, మాలిక్, కెవిపిఎస్ నాయకులు అయ్యప్ప, అంగన్వాడీలు రుపప్రియ, భారతి, పుష్పవతి, రాజమ్మ, ఆశావర్కర్లు నాగేశ్వరమ్మ ఆటో డ్రైవర్లు శ్రీనివాసులు, మర్దన్, అంజి, మున్సిపల్ కార్మికులు ఏసెప్, లక్ష్మన్న, వెంకటేష్, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం ..

గట్టు : హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంతో పాటు మండలంలోని మాచర్ల బలిగేరా గ్రామాలలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ నర్మదా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళ సంఘము జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల పాలకవర్గాల దోపిడీ దారులు అణిచివేతలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ వర్గ ఐక్యతను కాపాడుతున్న శ్రామిక ప్రజలకు 138 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరుగని పోరాటాలు చేస్తూ సాధించుకున్న కార్మికుల చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించి వేసే ప్రయత్నం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కుట్రలను ఎర్రజెండా తిప్పి కొట్టాలన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. మతోన్మాద విచ్చిన్న కర శక్తులను ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద , రాజప్ప , తిమ్మప్ప, రమేష్, పరుష రాముడు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంతా ఏకం కావాలి..

కార్మికులారా ఏకం కండి అని జోగులాంబ గద్వాల జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లావణ్య పిలుపునిచ్చారు. గట్టు మండలంలోని రాజశేఖర్ రెడ్డి మాచర్ల గ్రామంలో మే డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయమ్మ మండల యూనియన్ సభ్యురాలు, లక్ష్మి గ్రామ సంఘం యూనియన్ సభ్యురాలు, అర్జున వెంకటేశ్వర్లు అలంపూర్ తాలూకా కోఆర్డినేటర్, జీ నరసింహులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ పారిశుద్ధ్య కార్మికులు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలు రైతులు, చేనేత సంఘం కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం..
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి

ఉండవల్లి : బీజేపీ ప్రభుత్వంలో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి అన్నారు. పుల్లూరు టోల్ ప్లాంట్ దగ్గర ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో 29 లేబర్ కోర్టులను నాలుగు భాగాలుగా విభజించి ఎనిమిది గంటల పని విధానం తీసివేసి 12 గంటల పని విధానాన్ని కార్మికులపై రుద్దాలని చూస్తున్నదని అన్నారు. దేశంలోని కార్మికులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు తిప్పన్న , తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఇదన్న , కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పరంజ్యోతి , జిల్లా నాయకులు మద్దిలేటి , సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు , శాఖ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాఘవేంద్ర , న్యాయవాది మధు, ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పీటర్ , ప్రధాన కార్యదర్శి మద్దయ్య కోశాధికారి శేషన్న , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి : జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వర్గం ఏకమై బీజేపీని ఓడించాలని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. మనవపాడు మండల కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం 138వ మే డే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ 44 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా విభజించిందని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తున్న మతోన్మాద బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కడికక్కడే చిత్తు గా ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మద్దిలేటి, రఫీ, పరశురాముడు , అలిపిర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే ..

కార్మికులు ఏకమై మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు నాయకత్వంలో మండలంలోని అన్ని వర్గాల్లోని లోని కార్మికులందరూ ఏకమై జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు కాదిర్ భాష , మధు, కృష్ణ , మదిలేటి, రైతు సంఘం అధ్యక్షులు ఏదన్న , మద్దిలేటి , రాఘవేంద్ర, సుంకన్న , వెంకట్రాముడు, వెంకటేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

ఇటిక్యాల : మండలంలోని ఎర్రవల్లి చౌరస్తా ప్రధాన కూడలిలో కార్మిక దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎద్వర్క్ హెడ్ క్వార్టర్ హమాలీ సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎర్రవల్లి చౌరస్తాలో హమాలీ కార్మికుల యూనియన్తో కలిసి మే డే శుభాకాంక్షలు తెలిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు మేకల బీస్పల్లి ,తిరుపతి తిమ్మప్ప ,జగన్ , గోవిందు, రవి ,హుస్సేన్ , రాజు ,బీఆర్ఎస్ నాయకులు కృష్ణసాగర్, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ డెస్క్ :

1886 సంవత్సరం లో మే 3న అమెరికా దేశంలో చికగో నగరంలో రోజుకి 8 గంటల! పని దినంను కార్మికులు పోరాడి సాధించుకున్న దినమే మే డే అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ అలీ అన్నారు. బుధవారం పెద్దిరిపాడు లో , మద్దూరు మండల కేంద్రంలో మే డే సందర్భంగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 16 , 18 గంటల పాటు కార్మికులతో యజమానులు పని చేయించుకునే వారిని, కార్మికుల శ్రమను దోచుకునే వారని, దోపిడీ బానిసత్వంలోకి నెట్టబడిన కార్మిక వర్గం దారిద్రపు జీవితం నుంచి బయటపడేందుకు కార్మిక వర్గం ఒక్కటై దోపిడీ వర్గంపై పోరాటం చేశారని అన్నారు. కారల్ మార్క్స్ అందించిన,, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళు తప్పా,, అనే సమర నినాదంతో కార్మిక వర్గం వర్గం ఒకటై పోరాడిన దినమే మేడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం మద్దూరు మండల కార్యదర్శి హనుమంతు, వెంకట్ , కే శ్రీనివాస్, జె ఎల్లప్ప, కే. వెంకట్ , పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.













సైబర్ నేరాలపై అవగహన కలిగి ఉండాలి

- సైబర్ క్రైమ్ డీ ఎస్పీ పీ. సత్తయ్య



జోగులాంబ గద్వాల : సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తగా ఉండటం మంచిదని సైబర్ సెక్యూరిటీ విభాగం డీ. ఎస్పీ పీ. సత్తయ్య సూచించారు. బుధవారం ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు.. సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఉన్న ప్రయాణికులకు, విద్యార్థులకు సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైబర్ సెక్యూరిటీ విభాగం డీ.ఎస్పీ పీ.సత్తయ్య, జిల్లా సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీ ఎస్పీ మాట్లాడుతూ కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా బ్యాంక్ అదికారులు ఎవరూ కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరనే విషయాలను గుర్తిం చాలని , బ్యాంక్ వారు ఎలాంటి మెసేజ్ లు , లింక్స్ పంపరని గ్రహించా లన్నారు. ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెస్సెజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని సూచించారు. సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు కొత్త కొత్త ఆలోచనలతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మిమ్ములను అరెస్ట్ చేస్తామని, లేదంటే డబ్బులు వేయాలని బెదిరిస్తారని ఎవరూ కూడా డబ్బులు వేయకుండా లోకల్ పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆన్‌లైన్‌లో తక్కువ రేటుకు విలువైన వస్తువులు వస్తయంటే నమ్మి సైబర్ నేరాలకు గురికావద్దని, అలాగే మిసోలో ఆన్‌లైన్ షాపింగ్ చేయడం వల్ల మీకు కొన్ని లక్షల లాటరీ తాకిందని అవి పంపడానికి కొత్త రిజిస్టర్ ఫీ అంటూ సైబర్ మోసగాళ్ల మోసం చేసే ప్రయత్నం చేస్తారని, అట్టి వాటి పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి NCRP portal (www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారన్నారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ పట్టణ రెండవ ఎస్ఐ కొండూరు రాము, పోలీస్ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.